జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 16 | జులై | 2025 ◆ పేజీలు : 6


## రక్తదానం చేయండి జీవితాలను కాపాడండి

▪ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం కలెక్టరేట్, జులై 15, ప్రజాజ్యోతి: యువత రక్తదానం ను ఆదర్శంగా తీసుకొని రక్తదానం చేసి జీవితాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో జిల్లా రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఇండియన్ యూత్ సెక్యూర్డ్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణంలో రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత రక్త పరీక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

మిగతా 2 లో... ▸

2 లో..

## నయా నాయకత్వం వైపు...

# ఎదురు చూపులు..?

- ఇల్లందులో కారు పార్టీకి గడ్డుకాలం !
- నాయకత్వ లోపేమే ప్రధాన కారణం ?
- దీంతో కార్యకర్తల నుండి మద్దతు కోల్పోతున్న మాజీ ఎమ్మెల్యే
- గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ హరిప్రియ పై వ్యతిరేకత
- నియోజకవర్గంలో యాక్టివ్ గా సంజీవ్ నాయక్
- పూర్తి స్థాయి పట్టుకు కసరత్తులు
- పార్టి శ్రేణులు సైతం నయా నాయకత్వానికి మద్దతు..

ఇల్లందు భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నేతలు, కార్యకర్తలు నయా నాయకత్వం వైపు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ నియోజకవర్గానికి ఆ పార్టి తరుపున బాధ్యత వహిస్తున్న హరిప్రియ నాయక్.. నాయకత్వ లక్షణాలు లోపించడంతో ఇల్లందులో గులాబి నేతలు సంసిద్ధతలో పడ్డారు. గత సాదారణ ఎన్నికలలో ఓటమి చవిచుసినప్పటి నుండి హరిప్రియ ఎలాంటి పార్టి కార్యకలాపాలకి, కార్యకర్తల సమస్య తాలుకు వ్యవహారానికి హాజరు కావడం లేదు. ఈ పరిణమాలు పార్టిని, అక్కడి క్యాడర్ ను కొంత కలవర పెట్టెల ఉన్నాయి. దీంతో అక్కడ కారును నిలబెట్టుకోవాలంటే ఖచ్చితంగా నయా నాయకత్వమే మేలని కొందరు పార్టి నేతలు భావించారు. ఈ నేపథ్యం లోనే సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవ్ నాయక్ ను కొందరు ఆ పార్టీ నేతలు ఇల్లందుకు బిఆర్ఎస్ తరుపున పూర్తి ప్రాతినిద్యం వహించాల్సిందిగా కోరినట్టు తెలుస్తోంది.

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి / ఇల్లందు, ప్రజాజ్యోతి



## ఓసారి ఇటు చూడరూ..!

- అపరిశుభ్ర నిలయాలుగా.. ఖాళీ స్థలాలు
- పెరిగిన ముళ్ళపోదలు.. నిల్వ ఉంటున్న మురుగునీరు
- సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం
- హెచ్చరిక బోర్డులు పెట్టి మిన్న కుంటున్న అధికారులు

వర్షాకాలం వచ్చేసింది ఇళ్ల మధ్య ఉండే అపరిశుభ్ర ఖాళీ స్థలాల సమస్యలతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.. పలువురు యజమానులు స్థలాలు కొనుగోలు చేసి ఏళ్లుగా పట్టించుకోకుండా వది లేయడంతో చుట్టుపక్కల నివాసాలు ఉండేవారు అనేక అవస్థలు పడుతున్నారు.. అపరిశుభ్ర స్థలాల్లోకి చెట్లు, పోదలు పెరిగి మురుగునీరు చేరి దోమల వ్యాప్తి అధికంగా ఉండడంతో పాటు పాములు, విష పురుగులు పక్కన ఉన్న గృహాల్లోకి రావడంతో ఎప్పుడూ ఏ అనా రోగ్యానికి గురవుతామో అని ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతుంది.



2 లో..

◆ అశ్వారావుపేట, ప్రజాజ్యోతి



## గోరింట పండింది...

- ఆషాఢంలో గోరింటాకు సంబరాలు
- ఆధ్యాత్మికం, ఆరోగ్యం కలగలిపిన వేడుక

మహిళలకు ఆధ్యాత్మికతతో పాటు ఆనందాన్ని ఇచ్చే మాసం ఆషాఢం, ఆషాడంలో మహిళలు ఒకవైపు బోనాలు, మరోవైపు గోరింటాకు సంబురాలు జరుపుకుంటారు. బోనాల పండుగను రాజధాని నగరంలో ఆషాఢంలో జరుపుకుంటుండగా, పల్లెల్లో శ్రావణ మాసంలో జరుపుకుంటారు. కాగా గోరింటాకు సంబురాలను మాత్రం అన్ని ప్రాంతాల్లోనూ ఆషాఢంలోనే జరుపుకుంటారు. గోరింటాకు అంటే మక్కువ చూపని మహిళలు ఉండరు పెరిగిన ఆధునికతతో కోన్లు అందుబాటులోకి వచ్చినప్పటికీ పల్లెల్లో మహిళలు గోరెంట చెట్టు ఆకు తెచ్చుకుని ముద్దగా నూరి పెట్టుకోవడానికే ఇష్టపడతారు.

◆ భద్రాచలం, ప్రజాజ్యోతి

5 లో... ▸

## రక్తదానం చేయండి జీవితాలను కాపాడండి

(మొదటి పేజీ తరువాయి...)

ఉచిత రక్త పరీక్ష శిబిరంలో పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రజలు తమ యొక్క బ్లడ్ గ్రూప్ తెలుసుకోవడం సులభతరం అవుతుందన్నారు. దీని ద్వారా అత్యవసర సందర్భాల్లో రక్తదానం చేసేందుకు సులభంగా ఉంటుందని, అత్యవసర సమయంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని కావున ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరం ని ఉపయోగించుకొని తమ యొక్క బ్లడ్ గ్రూపు వివరాలను తెలుసుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత రక్తదానం కార్యక్రమం ఆదర్శంగా తీసుకొని ఆపద కాలంలో రక్తదానం చేసి జీవితాలను నిలబెట్టాలని కలెక్టర్ కోరారు. ఈ రక్త పరీక్ష తేదీ కేంద్రంలో తాను కూడా రక్తపరీక్ష చేయించుకున్నానని అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉన్నానని కలెక్టర్ తెలిపారు. ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరం ద్వారా తమ బ్లడ్ గ్రూపు ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ఇలా తెలుసుకోవడం ద్వారా ఎదుటి వ్యక్తికి సహాయం చేయడమే కాకుండా తన యొక్క బ్లడ్ గ్రూప్ పై అవగాహన ఉండటం స్వీయ సంరక్షణకు కూడా ఉపయోగపడుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరు తమ యొక్క బ్లడ్ గ్రూప్ సంబంధిత వివరాలను తప్పనిసరిగా తెలుసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో వెలసిరి వెంకటరమణ,మనోహర్, వెంకట పుల్లయ్య, డీఎస్పీ రెహమాన్, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, ఆటో డ్రైవర్లు , కార్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

# నయా నాయకత్వం వైపు ఎదురుచూపులు..?

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి / ఇల్లందు, జులై 15, ప్రజాజ్యోతి:** ఇల్లందు భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నేతలు, కార్యకర్తలు నయా నాయకత్వం వైపు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ నియోజకవర్గానికి ఆ పార్టీ తరుపున బాధ్యత వహిస్తున్న హరిప్రియ నాయక్.. నాయకత్వ లక్షణాలు లోపించడంతో ఇల్లందులో గులాబి నేతలు సంసిద్ధతలో పడ్డారు. గత సాధారణ ఎన్నికలలో ఓటమి చవిచుసినప్పటి నుండి హరిప్రియ ఎలాంటి పార్టీ కార్యకలాపాలకి, కార్యకర్తల సమస్య తాలుకు వ్యవహారానికి హాజరు కావడం లేదు. ఈ పరిణమాలు పార్టీని, అక్కడి క్యాడర్ ను కొంత కలవర పెట్టెల ఉన్నాయి. దీంతో అక్కడ కారును నిలబెట్టుకోవాలంటే ఖచ్చితంగా నయా నాయకత్వమే మేలని కొందరు పార్టీ నేతలు భావించారు. ఈ నేపధ్యం లోనే సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవ్ నాయక్ ను కొందరు ఆ పార్టీ నేతలు ఇల్లందుకు బిఆర్ఎస్ తరుపున పూర్తి ప్రాతినిధ్యం వహించాల్సిందిగా కోరినట్టు తెలుస్తోంది.



### నాయకత్వ లోపమే..

గత సాదారణ ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ పోటీ చేయగా, ఆమెపై కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య 57,309 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అయితే ఆ అసెంబ్లీ ఎన్నికల్లోను సిట్టింగ్ సీటు హరిప్రియ నాయక్ కు కేటాయించవద్దని నియోజకవర్గ వ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు పలు దఫాలుగా సమావేశం ఏర్పాటు చేసి పార్టీ అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్ళారు. అయినప్పటికీ అధినేత కేసిఆర్ నాయకుల వ్యతిరేకతను పక్కనపెట్టి ఆ సీటు హరిప్రియకు కేటాయించారు. దీంతో ఆసంతృప్తి చెందిన కొందరు బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దిని తాలుకు పరిణామాన్ని పార్టీ ఆ ఎన్నికలలోనే చవిచూసింది. జిల్లా వ్యాప్తంగా అత్యధిక ఓట్లతో ఇల్లందులో ఓడిపోయింది. తదనంతరం సుమారుగా ఒక సంవత్సరం పాటు మాజీ ఎమ్మెల్యే ఇల్లందు వైపు కన్నెత్తి కూడా చూడలేదని క్యాడర్ అంటున్నారు. పార్టీ రాష్ట్ర ఆదేశాల మేరకు అడపాదడపా కార్యక్రమాలకు వచ్చామా..వెళ్ళామా.. అన్న చందంగానే ఉన్నారని ఆరోపిస్తున్నారు. దీంతో పట్టణంలో కారు పార్టీ కార్యకర్తలు కొంత అసహనానికి గురయ్యినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే బిఆర్ఎస్ ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా కొంత క్యాడర్ భూక్య సంజీవ్ నాయక్ వైపు మొగ్గు చూపుతున్నట్లు స్పష్టమవుతుంది. గత కొన్ని రోజుల క్రితం బిఆర్ఎస్ శ్రేణులు కొందరు కోదాడలోని భూక్యా సంజీవ్ నాయక్ స్వగృహంలో కలవడం ఈ ఆరోపణకి మరింత బలాన్ని చేకూర్చుతుంది. దీంతో ప్రస్తుతం ఈ అంశం ఇల్లందు నియోజకవర్గం, జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.

### నయా నాయకత్వాన్ని..

సంజీవ్ నాయక్.. నియోజకవర్గ స్థాయిలో ఇప్పటి వరకు పూర్తి రాజకీయ బాధ్యతలు చేపట్టని ఓ నాయకుడు. అయితే తన విద్యార్థి దశ నుండే ఇతను తెలంగాణ ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటున్నాడు. తోలినాళ్ళ నుండే కెసిఆర్ ను అత్యధికంగా అభిమానించుకుంటూ మలిదశ ఉద్యమంలోను విద్యార్థి సంఘటితను ఏర్పాటు చెయ్యడంలో తన వంతు పాత్రను సఫలం చేశారు. గిరిజన హక్కుల కోసం ఆరాటపడే వ్యక్తిగా ఇతనికి పెరుంది. లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) కు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా, ఎంపిటిసిగాను బాధ్యతలు వహించినా అనుభవం ఇతనికి ఉంది. దీనితోపాటు సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుకుడిగాను ఉన్నారు. విద్యాభ్యాసంలో గ్రాడ్యుయేట్, ఎల్.ఎల్.బి పూర్తిచేసిన ఈయన నిరుద్యోగులకు సంబంధించిన ఎన్నో అంశాల పైన ఇప్పటి వరకు పోరాడారు. గత కొంతకాలంగా ఇల్లందు నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ పేరిట పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అక్కడి నేతలు కొందరు ఈ నియోజకవర్గ నుండి టిఆర్ఎస్ పార్టీ తరపున ప్రాదన్యత వహిస్తూ, తమకు అందుబాటులో ఉండాలని అతనికి కోరినట్టు సమాచారం. దీంతో ఆయన ఈరోజు ఇల్లందులో పలువురు నాయకులతో కలిసి పత్రికా సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఈ కొత్త నాయకత్వాన్ని అధిష్టానం అంగీకరిస్తుందా..? దీనిపై హరిప్రియ వర్గం ఎలాంటి కార్యాచరణతో ముందుకు వెళుతుందో అన్నది వేచి చూడాలి.

### ఉద్యమ పార్టీకి కార్యాలయం ఎక్కడ..

బిఆర్ఎస్ కు 25 ఏళ్ల చరిత్రతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, 2 పర్యాయాలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత ఉంది. అయిన ప్రస్తుత ఆ పార్టీకి ఇల్లందులో ఎలాంటి అధికారిక కార్యాలయం లేదు. జిల్లాలోని ఉద్యమ నాయకుడు దిండిగల రాజేందర్ కు చెందిన ఇల్లందులోని ఓ కార్యాలయం ఇప్పుడు ఆ పార్టీ క్యాడర్ కు దిక్కైంది. కాంగ్రెస్, సిపిఐ, సీపీఎం, సిపిఐ (యంఎల్) న్యూడెమోక్రసీ, ప్రజాపంధా పార్టీలకు సొంత కార్యాలయాలు ఉండగా.., బిజెపి, టీడీపీ పార్టీలు అద్దె రూపంలో కార్యాలయలను ఏర్పాటు చేసుకొని కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. కానీ బిఆర్ఎస్ శ్రేణులు మాత్రం రోడ్ల వెంబడి ఉన్న చెట్లు, టీ స్టాల్స్, హోటల్స్ లలో కూర్చొని వ్యవహారం నడిపించాల్సిన పరిస్థితి నెలకొంది.

# ఓసారి ఇటు చూడరూ..!

- అపరిశుభ్ర నిలయాలుగా.. ఖాళీ స్థలాలు
- పెరిగిన ముళ్ళపొదలు.. నిల్వ ఉంటున్న మురుగునీరు
- సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం
- హెచ్చరిక బోర్డులు పెట్టి మిన్న కుంటున్న అధికారులు

**అశ్వారావుపేట, జూలై 15, ప్రజాజ్యోతి:** వర్షాకాలం వచ్చేసింది ఇళ్ల మధ్య ఉండే అపరిశుభ్ర ఖాళీ స్థలాల సమస్యలతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.. పలువురు యజమానులు స్థలాలు కొనుగోలు చేసి ఏళ్లుగా పట్టించుకోకుండా వదిలేయడంతో చుట్టుపక్కల నివాసాలు ఉండేవారు అనేక అవస్థలు పడుతున్నారు.. అపరిశుభ్ర స్థలాల్లోకి చెట్లు, పోదలు పెరిగి మురుగునీరు చేరి దోమల వ్యాప్తి అధికంగా ఉండడంతో పాటు పాములు, విషపురుగులు పక్కన ఉన్న గృహాల్లోకి రావడంతో ఎప్పుడూ ఏ అనారోగ్యానికి గురవుతామో అని ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. మున్సిపాలిటీ పరిధిలో అనేక ప్రాంతాలలో ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు తొలగించకపోవడంతో ఇప్పుడు అది సమస్యగా మారింది. వర్షాలకు రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ



సరిగా లేక అల్లాడిపోతున్న ప్రజలకు ఇది చాలదన్నట్లు ఖాళీ స్థలాల్లోని పిచ్చి మొక్కలు, మురుగునీరు ఇబ్బందులు పెడుతుండడంతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు.

### ప్రధాన ప్రాంతాల్లోనూ తప్పని ఇబ్బందులు

అపరిశుభ్ర ఖాళీ స్థలాల సమస్య పట్టణ సరిహద్దు ప్రాంతాలలోనే అనుకుంటే పొరబడ్డట్టే ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ప్రాంతాలు, వాణిజ్య సముదాయాలలో సైతం దశాబ్దాల కిందట స్థలాలు కొనుగోలు చేసిన యజమానులు వాటి చుట్టూ నివాసాలు ,భవనాలు ఏర్పడిన సరే వారి స్థలాలను అభివృద్ధి చేయకుండా వదిలేయడం వలన పిచ్చి మొక్కలు, చెత్త ,వ్యర్థాలు చేరడంతో పాటు లోతట్టుగా ఉండటం వల్ల మురుక్కునీరు చేరి అపరిశుభ్రంగా దుర్వాసనతో నిండి ఉంటున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని ప్రధానంగా షిరిడి సాయినగర్, గుర్రాల చెరువు రోడ్, గాంధీ బొమ్మ సెంటర్, పాత ఆంధ్ర బ్యాంకు రోడ్, చిన్నంశెట్టి బజార్, మద్దిరావమ్మ గుడి, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఏరియా తదితర ప్రాంతాల్లో ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు స్థానికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

### అమలు కాని ఆదేశాలు..

ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలను స్థల యజమానులు తొలగించాలని మున్సిపాలిటీ అధికారులు జారీ చేసిన ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. ఖాళీ స్థలాలను గుర్తించి అందులో పిచ్చిమొక్కలు పెరుగుతున్నట్లయితే స్థల యజమానులకు నోటీసులు జారీ చేయడంతో పాటు వాటిని పట్టించుకోని వారిపై అపరాధ రుసుము విధించాల్సి ఉన్న అధికారులు ఎందుకో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నట్లు తెలుస్తోంది. వారి నిర్లక్ష్యం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలలో ఆందోళన వ్యక్తమవుతోంది ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

**పాములు.. తేళ్లు తిరుగుతున్నాయి .. పమిడి రాములమ్మ, గృహిణి... కాలింగుల బజార్**



మా ఇంటి పక్కనే పెద్ద ఖాళీ స్థలం ఉండడంతో పిచ్చి మొక్కలు గుబురుగా పెరిగాయి మీరు కూడా నిలవ ఉండటం వల్ల పాములు, తేళ్లు తిరుగుతున్నాయి. ఒక్కొక్కసారి అవి మా ఇళ్లల్లోకి వస్తున్నాయి .. ఖాళీ స్థలాల్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి మురుగనీరు నిలవ లేకుండా చర్యలు తీసుకోవాలి.

**దోమల బెడదతో అవస్థలు పడుతున్నాం.... తోట కృప.. గృహిణి.. శ్రీ షిరిడి సాయి నగర్**



మా ఇంటి పక్కన ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు బాగా పెరిగాయి వర్షాలకు దుర్వాసన రావటంతో పాటు దోమలు బాగా వస్తున్నాయి చుట్టూ ఇళ్లల్లో చిన్నపిల్లలు ఉన్నారు పిచ్చి మొక్కలు తీసి వేయించి దోమలు బెడద తొలగించాలి

**నోటీసులు జారీ చేశాం... చర్యలు తీసుకుంటాం... నాగరాజు మున్సిపల్ కమిషనర్ అశ్వారావుపేట**



ఆ మున్సిపాలిటీ పరిధిలోని ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేశాం.. వారి స్థలాలలో ఉన్న చెట్లు పొదలు తొలగించేందుకు " మురుగు నీరు నిలవ లేకుండా చేసేందుకు సమయం కూడా ఇచ్చాం.. ఇతర పనులు, సిబ్బంది కొరత వలన చర్యలు తీసుకోవడం కొంచెం ఆలస్యం అవుతుంది.. స్థలాలు కొనుగోలు చేసి వాటిని శుభ్రం చేయకుండా వదిలేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటాం



# ఉత్సాహంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు

- స్వయం సహాయ సంఘం మహిళా సభ్యులకు రక్తహీనతపై అవగాహన కార్యక్రమం
- ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ విద్యా చందన



**టేకులపల్లి,జూలై15,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిఆర్డిఓ,అడిషనల్ కలెక్టర్ విద్యా చందన ఆధ్వర్యంలో మంగళవారం సురానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కంచర్ల వెంకటేష్ చే స్వయం సహాయక సంఘం మహిళ సభ్యులకు రక్తహీనతను గుర్తించడానికి ప్రత్యేకమైన వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆర్డిఓ , అడిషనల్ కలెక్టర్ విద్యా చందన పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ మహిళల్లో ఎక్కువ మంది రక్తహీనతతో బాధపడుతున్నారని ఆరోగ్యమే మహాభాగ్యమని రక్తహీనత వల్ల నీరసం ఆయాసం తద్వారా పనులు చేసుకోలేకపోవడం తరచూ వ్యాధుల బారిన పడటం తద్వారా అన్ని రంగాలలో వెనుకబడిపోవడం ఉంటాయని దీనికి ఏకైక పరిష్కారం మార్గం రక్తహీనత పై అవగాహన కలిగి ఉండాలని వారు తెలిపారు. రక్తహీనత లోపాన్ని అధిగమించడానికి కావాల్సిన ఎక్కువ ఇనప దాతువు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం మంచిదని పెరటి తోటల్లో పెంచిన ముదురు రంగు ఆకుకూరలను విరివిగా తీసుకోవడం మునగాకు కరివేపాకు బెల్లం తో తయారు చేసిన రాగి లడ్డు నువ్వుల లడ్డు పల్లి చెక్క రోజువారీ తీసుకోవడం అలాగే విటమిన్ – సి, ఉన్న నిమ్మజాతి పండ్లను విరివిగా తీసుకోవాలని కోరారు. మన శరీరానికి ప్రతిరోజు కావాల్సిన విటమిన్స్ మినరల్స్ ప్రోటీన్స్ ఉండే ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వారు సూచించారు. ఏ ఇంట్లోనైనా గృహిణి ఆరోగ్యంగా ఉంటేనే ఆ ఇంట్లోని కుటుంబ సభ్యులందరూ ఆరోగ్యంగా ఉంటారని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం సృష్టించవచ్చని వారు తెలిపారు.ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మహిళలకు రక్తహీనత కు సంబంధించి ప్రత్యేక పరీక్షలు వాటికి సంబంధించిన చికిత్స అందిస్తారని దాన్ని ఉపయోగించుకోవాలని మహిళా సంఘాల సభ్యులను వారిని కోరారు.అలాగే ప్రతి మహిళ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన లో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన లో తప్పనిసరిగా ఇన్సూరెన్స్ లో చేరి ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారిణి విజయశ్రీ ,డీపీఎం సమ్మక్క, ఏపిఎం రవికుమార్ ,సీసీలు సునీల్ కుమార్ ,నాగేశ్వరరావు లతోపాటు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణాధికారి దేవా, సూపర్వైజర్ కౌసల్య సింగ్ ,ల్యాబ్ టెక్నీషియన్ రాజు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బూర్గంపహాడ్ సొసైటీకి రూ.3.16లక్షల చెక్కు అందజేత



**బూర్గంపహాడ్, జూలై 15 (ప్రజా జ్యోతి ):** ఎఫ్పీవోల బలోపేతానికి, వ్యాపార అభివృద్ధికి క్రెడిట్ యోగ్యతను పెంచడానికి జిల్లాలో 11 సహకార సంఘాలను ఎఫ్పీవో(రైతు ఉత్పత్తిదారుల సంస్థ)కు ఎంపిక చేయగా అందులో బూర్గంపహాడ్ సొసైటీ కూడా ఎంపికైంది. అయితే బూర్గంపహాడ్ సహకార సంఘానికి మూడు నెలలకు రూ.3.16లక్షల చెక్కును స్టేషనరీ నిమిత్తం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అందజేయగా ఆ చెక్కును రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతులమీదుగా సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు మంగళవారం అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్పీవో(రైతు ఉత్పత్తిదారుల సంస్థ)పథకంలో రైతుల వద్ద నుంచి ఎఫ్పీవో షేర్ ధనం వసూలు చేస్తే దానికి అదనంగా ఈక్విటీ గ్రాంట్ను అందిస్తుందని, రైతు ఉత్పత్తిదారుల ఆర్థిక స్థావరాన్ని బలోపేతం చేయడానికి రూపొందించబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో బత్తిన వెంకటప్రసాద్ ఉన్నారు.

## ఆకారణంగా ప్రహరీ గోడ కూల్చడం సరికాదు



**ఇల్లందు, జులై 15, ప్రజాజ్యోతి:** గత కొన్ని ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన కొంత సొంత స్థలంలో నిర్మించుకున్న ప్రహరీ గోడను మున్సిపల్ శాఖకు చెందిన వారు కూల్చడం సరికాదని పట్టణంలోని 18వ వార్డుకు చెందిన పిల్లి మీనమ్మ, పందిళ్ల వెంకన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2019లో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో రెగ్యులరైజేషన్ చేయడం జరిగిందని, 2020లో డాక్యుమెంటేషన్ వచ్చినట్లు తెలిపారు. అప్పుడు మీనమ్మ, తాను బిఆర్ఎస్ పార్టీలో ఉన్నామని, అప్పుడు ఆక్రమణ కానిది ఇప్పుడెలా అవుతుందని ప్రశ్నించారు. తాము పార్టీ మారినందుకే ఇలా చేస్తారా అని, ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ నాయకులకు రోడ్డు మూసివేసిన విషయం కనబడలేదా అని ప్రశ్నించారు. తమను రాజకీయంగా ఎదుర్కొలేక ఇలా చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ప్రహరీ గోడ విషయంలో అధికారులు తన వద్ద ఉన్న పత్రాలను పరిశీలించకుండానే ఏకపక్షంగా చర్యలు తీసుకున్నారని ఆరోపించారు. 76 జిఓ ద్వారా పట్టా వచ్చిన విషయంపై అధికారులు సబ్ రిజిస్టర్ కు లెటర్ పెట్టగా, ఒరిజినల్ పత్రాలను సబ్ రిజిస్టర్ చెప్పినట్టు తెలిపారు. గత కొన్ని ఏళ్ల నుంచి మున్సిపాలిటీకి పన్నులు చెల్లించామన్నారు. దోబీ ఘాట్ కు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 5 గుంటల భూమి కేటాయించడం జరిగిందని, ముఖ్యంగా ఆ స్థలన్ని సర్వే చేయకుండా తమ స్థలం ప్రభుత్వానిదని అనడం ఏమిటని ఆరోపించారు. కూల్చిన ప్రహరీ గోడకు ఎవరు బాధ్యత వహిస్తారని, న్యాయపరంగా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ విషయంపై ఇల్లందు కమిషనర్ చింత శ్రీకాంత్ ను వివరణ కోరగా ధోబి ఘాట్ సమీపంలోని ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇల్లందు రెవెన్యూ శాఖకు లేఖ రాయడం జరిగిందన్నారు. మీనమ్మ పేరుపై 76 జిఓ ద్వారా సుమారుగా 950 గజాల స్థలానికి పట్టా ఇవ్వడం జరిగిందని, వారి స్థలం 1200 గజాలకు పైగా ఉందని నివేదికలు వచ్చాయన్నారు. దింతో గత 15 రోజుల క్రితం వారిని మున్సిపల్ కార్యాలయానికి పిలిచి 76 జిఓ ద్వా రా వచ్చిన పట్టాకు అదనంగా ఉన్న స్థలం ప్రభుత్వానికి చెందినదని, మీరే మీ హద్దు దాటి కట్టిన ప్రహరీ గోడను కూల్చాలని చెప్పామని పేర్కొన్నారు. ప్రహ రీ గోడను వారు కూల్చని పక్షంలో తమ సిబ్బందితో కూల్చడం జరిగిందన్నారు.

## భీమునిగూడెంలో వైద్య శిబిరం డెంగ్యూ, మలేరియా పై అవగాహన




**అన్నపురెడ్డిపల్లి, జూలై 15, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల భీమునిగూడెం గ్రామంలో మంగళవారం ఎర్రగుంట ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించబడింది. వైద్యురాలు ప్రియాంక పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటు మందుల పంపిణీ కూడా చేపట్టారు.ఇంటింటికీ వెళ్లి ప్రజల్లో అవగాహన కల్పించిన వైద్య సిబ్బంది, నిల్వ ఉన్న నీటిలో లార్వాల వల్ల డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ఇంటిలోని వాడని పాత్రలు, తొట్లు, పగిలిన గిన్నెలు, కొబ్బరి చిప్పలు మొదలైన వాటిలో నీరు నిల్వ కాకుండా చూసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు.జ్వరం లక్షణాలు ఉన్నవారికి అవసరమైన రక్త పరీక్షలు, ముఖ్యంగా ప్లేట్లెట్ కౌంట్ ఎర్రగుంట ఆరోగ్య కేంద్రంలోనే అందుబాటులో ఉన్నాయని, ప్రైవేట్ ల్యాబ్‌లకు వెళ్లకుండానే ఉచితంగా పరీక్షలు చేయించుకోవచ్చని ప్రజలకు తెలియజేశారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ రాంప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ ప్రకాశరావు, ఆరోగ్యకార్యకర్త రాణి, హెల్త్ అసిస్టెంట్ రాందాసు, ఆశా కార్యకర్తలు పద్మ, తిరుపతమ్మ, జాన్సీ, విజయలక్ష్మి, వెంకటలక్ష్మి, లక్ష్మి, సింధు, సీతమ్మ, లలిత పాల్గొన్నారు.

## పారిశుధ్య లోపం పంచాయతీకి శాపం

- కోతుల బెడదతో బెంబేలెత్తుతున్నాం
- ఎంపిడివోకి బిజెపి వినతి పత్రం



**లక్ష్మీదేవిపల్లి, జులై 15, ప్రజాజ్యోతి:** కోతులు గుంపులుగా సంచరిస్తూ ఇళ్ళలోకి చొరబడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, గ్రామస్తులు బెంబేలెత్తున్నామని, కోతుల బెడద నుండి ప్రజలను కాపాడాలని బిజెపి లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపిడివోకి బిజెపి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా గాంధీ మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని 31 గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలు సరిగా నిర్వహించడం లేదని, ఈ కారణంతో కోతులు విపరీతంగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇండ్లలో గ్రామాలలో చెత్త పేర్కొని ఉండటం, దానికి తోడు వర్షాకాలం అవటం వల్ల సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నాయని తెలిపారు. దీనిపై సత్వర చర్యలు చేపట్టవలని కోరారు. మొర్రేడు వాగు పరివాహక ప్రాంతాల గ్రామాలైన శ్రీనగర్, అశోక్ నగర్, ప్రశాంతినగర్, సంజయ్ నగర్ గ్రామాలలో కోతుల బెడద విపరీతంగా ఉందన్నారు. కోతులు అనేక మందిని గాయపరచటమే కాకుండా కొందరి ప్రాణాల మీదకు తెస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సత్వరమే చర్యలు తీసుకోవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు రెడ్డెం నవీన్, శివాజీ, సీనియర్ నాయకులు గోవింద చారి, ఉపాధ్యక్షులు, కవిత, కార్యదర్శులు అరుణ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- ఆల్పెన్షనర్స్ అసోయేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా, ప్రదర్శన

**భద్రాచలం టౌన్,జూలై 15(ప్రజాజ్యోతి ):** ఆల్పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కొత్తగూడెంలోని కలెక్టరేట్ వద్ద విశ్రాంత ఉద్యోగులు ప్రదర్శన నిర్వహించి ప్లకార్డులు చేతబూని ధర్నా చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు చల్లగుళ్ల నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు ఎంవీఎస్ నారాయణ, భద్రాచలం డివిజన్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పెండింగ్లో ఉన్న ఐదు డీఆర్లు వెంటనే ప్రకటించాలని, పీఆర్సీ ఇవ్వాలని, రిటైర్డ్ అయినవారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని, ప్రభుత్వం రూ. 398కు పనిచేసిన ఉపాధ్యాయులకు పనిచేసిన కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, పెన్షన్కు కలపాలని, సీనియర్ సిటిజన్లకు



బస్సు, రైలు, విమా నాల్లో రాయితీలు కల్పించాలని నినాదాలు చేశారు. అనంతరం సమస్యలతో కూడి న వినతిపత్రం కలెక్టరేట్లో అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్కు అందజేశారు. ఈ కార్య క్రమంలో పెన్షనర్ల సంఘం కోశాధికారి కృష్ణమూర్తి, నాయకులు ఏసుపాదం, వర లక్ష్మి, రమణ, రమణారావు, రామ్మోహనరావు, రాజబాబు, బందు నర్సింహా రావు, పంపన సత్యనారాయణ, విష్ణు, మొలకల సుబ్రమణ్యం, బైరు నర్సింహారావు, మురళీకృష్ణ, అక్కయ్య, రాజు, కొండలరావు, చింతా రాధాకృష్ణ, మూర్తి పాల్గొన్నారు.

## రక్తహీనత పరీక్షల నిర్వహణ



**ఇల్లందు, జులై 15, ప్రజాజ్యోతి :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం రొంపేడు ప్రభుత్వ వైద్యశాలలో ఇందిరా క్రాంతి స్వయం సహాయక సంఘాల సభ్యులకు డా. కవిత, డా. మురళీ కృష్ణలు రక్త హీనత పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ రాజు, హెచ్ఎస్ రాజు, హెచ్వి రత్నకళ, సిబ్బంది అరుణ, అశాలత, కోటేశ్వరరావు, వహీదా, వెంకట్, శాంత తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటిని మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు



**టేకులపల్లి, జూలై 15, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ని ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడా మంగీలాల్ నాయక్, మండల నాయకులు ఇది గణేష్, ఇస్లావత్ రెడ్డి నాయక్, బద్రు నాయక్, దళపతి శ్రీనివాస్ రాజ్, పోషాలు, రవి నాయక్, భద్రం, సర్దార్, ఇస్తారి, లక్ష్మీనారాయణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి ఆలయంలో అన్నదానం



**భద్రాచలం టౌన్, జూలై 15(ప్రజాజ్యోతి) :** భద్రాచలం పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. మంగళవారం కావడంతో ఆలయానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధప్రసాదాలు అందజేశా రు. తాళ్లూరు భారతి జ్ఞాపకార్ధం కుటుంబసభ్యులు అన్నదానం ఏర్పాటు చేయగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## రేగాకు బెజ్జంకి పరామర్శ



**బూర్గంపహాడ్, జూలై 15 (ప్రజా జ్యోతి) :** బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును మంగళవారం బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, బీఆర్ఎస్ నాయకులు బెజ్జంకి కనకాచారి పరామర్శించారు. రేగా మాతృమూర్తి నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఈ విషయం తెలుసుకున్న ఆయన కరకగూడెంలోని రేగా నివాసానికి వెళ్లి నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి రేగా, కుటుంబసభ్యులను పరామర్శించారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 'నేషనల్ జియోస్పేషియల్ ప్రాక్టీషనర్ అవార్డు

- **ఈ నెల 17న IIT బాంబేలో అవార్డు అందుకోనున్న జితేష్ వి. పాటిల్**
- **జిఐఎస్ ద్వారా గ్రామీణ సమస్యల పరిష్కారానికి మార్గదర్శకంగా నిలిచిన విశిష్ట కృషికి గౌరవం**

**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 15, ప్రజా జ్యోతి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగానికి ప్రతినిధిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కు నేషనల్ జియోస్పేషియల్ ప్రాక్టీషనర్ అవార్డు' లభించింది. ఈ అవార్డు జూలై 17, 2025న ఐఐటి జరుగనున్న 'ఓపెన్ సోర్స్ జిఐఎస్ డే' లో ఐ ఎస్ ఆర్ ఓ చైర్మన్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా బహుమతిని అందజేయనున్నారు, భారతదేశంలో జిల్లా స్థాయిలో మొట్ట మొదటిగా 'ఓపెన్ సోర్స్ జి ఐ ఎస్ కోహార్ట్' ఏర్పాటు చేసి, గ్రామీణ సమస్యల పరిష్కారానికి జియోస్పేషియల్ టెక్నాలజీని ప్రాక్టికల్‌గా వినియోగించడంలో కలెక్టర్ విశిష్టమైన కృషి చేయడంతో పాటు, గోదావరి వరదలపై ఫ్లడ్ ప్రిడిక్షన్ అనాలిసిస్ కోసం జి ఐ ఎస్ ఆధారంగా పరిష్కారాలను అమలు చేయడానికి తొలిసారిగా ప్రయత్నాలు చేయడం, గ్రామీణ స్థాయిలో జిఐఎస్, స్కిల్లింగ్, సామర్థ్య నిర్మాణంలో ఉన్నత నమూన రూపొందించడం వలన కలెక్టర్ కు ఈ అవార్డు వరించింది, ఈ ప్రాజెక్టులో తొలి అడుగుగా, జిల్లా కలెక్టర్ చొరవతో ఐఐటి బాంబే ఎఫ్ ఓ ఎస్ ఎస్ ఈ ఈ, జి ఐ ఎస్ దాని భాగస్వామి హెచ్ పి హెచ్‌ఎఫ్ తో కలిసి భారతదేశపు మొట్టమొదటి "ఓపెన్ సోర్స్ జిఐఎస్ కోహార్ట్" ను మే 6, 7 తేదీలలో అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అగ్రికల్చర్, మైనింగ్, ఇంజనీరింగ్ విద్యార్థులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. క్యూ జి ఐ ఎస్ ద్వారా గ్రామీణ సమస్యల పరిష్కారానికి జియోస్పేషియల్ డేటా వినియోగం ఎలా చేయాలో ప్రాక్టికల్‌గా నేర్పించారు. ఉదాహరణకు, గోదావరి వరదల సమయంలో నీటి స్థాయిని బట్టి ముంపు గ్రామాలను ముందుగానే గుర్తించి హెచ్చరికలు జారీ చేయడం, వివిధ పి హెచ్ సి సబ్ సెంటర్ పరిధిలో గల గవర్నమెంట్ స్కూల్స్ నీ జి ఐ ఎస్ మ్యాప్ చేసి, పిహెచ్సి పరిధిలో విద్యార్థులు ఆరోగ్యం పట్ల డాక్టర్లను అప్రమత్తం చేయటం. ఈ విధముగా, వివిధ శాఖల సమాచారమును, భౌగోళిక సమాచారంతో కలిపి ఆలోచన చేసి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునేలా జిఐఎస్ ఉపయోపడుతుంది. భౌగోళిక డేటా ఆధారంగా క్షేత్రస్థాయి సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలు కనుగొనడం వంటి అంశాలపై ట్రైనింగ్ ఇచ్చారు. ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం అభివృద్ధి దశలో కొనసాగుతోంది. ఇటువంటి జి ఐ ఎస్ సాఫ్ట్వేర్ అందరికీ అందుబాటులో, గ్రామీణ ప్రాంతాలకు కూడా అందించటం ముఖ్యమైన మైలు రాయిగా పేర్కొనవచ్చు, తదుపరి దశలో ప్రతిభావంతమైన విద్యార్థులను ఎంపిక చేసి, ఐఐటి బాంబే, ఎఫ్ ఓ ఎస్ ఎస్ ఈ ఈ జిఐఎస్ సహకారంతో ఓపెన్ సోర్స్, జిఐఎస్ ఉపయోగించి, గ్రామీణ సమస్యల పరిష్కారానికి భౌగోళిక సమాచారమును ఏ విధముగా ఉపయోగించాలో విద్యార్థులకు ఇంటర్న్ షిప్‌లు రూపం లో నేర్పించడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి, ఈ విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి పథంలో ముందు ఉండగా, కొత్తగూడెం కలెక్టర్ ఈ ప్రయత్నంలో కృషి పడిన హెచ్ పి హెచ్ ఎఫ్ బృందానికి, యాస్పిరేషనల్ బ్లాక్ ఫెలో నవనీత్ కి అభినందనలు తెలిపారు. ఈ అవార్డు రావడం జిల్లా వాసులందరికీ గర్వకారణం అని వెల్లడించారు. ఈ అవార్డును ఎఫ్ ఓ ఎస్ ఎస్ ఈ ఈ, ఐఐటి బాంబే, విద్యాశాఖ, భారత ప్రభుత్వం ఎన్ ఎం ఇ సి ఐ టి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'నేషనల్ జియోస్పేషియల్ అవార్డ్స్ 2025 (ఎడిషన్ 02)' కింద ప్రదానం చేయనున్నారు. జియోస్పేషియల్ టెక్నాలజీ వినియోగాన్ని ప్రోత్సహించడానికి, 'నేషనల్ జియోస్పేషియల్ పాలసీ 2022', ఇండియన్ స్పేస్ పాలసీ 2023' కు అనుగుణంగా ఈ అవార్డులు అందించబడుతున్నాయి. భారత ప్రభుత్వం 2022 డిసెంబరు 28న జాతీయ జియోస్పేషియల్ పాలసీ 2022 ను ప్రవేశపెట్టింది. దీని ముఖ్య ఉద్దేశ్యం సామాన్య ప్రజలకు జియోస్పేషియల్ సమాచారం అందుబాటులోకి తీసుకువచ్చి, ఆ ఆధారంగా ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించుకునే అవకాశాలను కల్పిస్తూ, జాతీయ అభివృద్ధి, ఆర్థిక శ్రేయస్సుకు బలమైన జియోస్పేషియల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం. ఈ విధంగా జియోస్పేషియల్ టెక్నాలజీని సమర్థంగా వినియోగిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే విధంగా పనిచేస్తున్న భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా యంత్రాంగాన్ని గుర్తించి జిల్లా కలెక్టర్ కు ఈ అవార్డు లభించ డం, జిల్లాకు గర్వకారణం.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం టౌన్, జూలై 15(ప్రజాజ్యోతి) :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారికి అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. గాలి గోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామి వారికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. అనంతరం కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

## కామిక్ రచన పోటీలలో జిహెచ్ఎస్ బాలికలు ప్రతిభ





**టేకులపల్లి, జూలై15, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం విద్యా శిక్షణ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన కామిక్ రచన పోటీలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లి పదవ తరగతి విద్యార్థిని మల్లు.తేజస్విని జిల్లా ప్రథమ బహుమతి ,శాగంటి హర్షిత కన్సోలేషన్ బహుమతి సాధించారు. వీరిద్దరిని పాఠ శాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎం.మోహన్ రావు ,మిగతా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, టేకులపల్లి మండల విద్యాశాఖాధికారి జగన్ అభినందనలు తెలియజేశారు.

## పంచాయతీల్లో పారిశుధ్యం కరువు



**పాల్వంచ(రూరల్), జూలై 15, ప్రజా జ్యోతి:** పాల్వంచ మండల సేవాలాల్ మండల అధ్యక్షులు జర్పల పరమేష్ ఏర్పాటు చేసిన సమావేశం లో సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర జనరల్ సెక్రటరీ అంగోత్ నగేష్ పాల్గొనడం జరిగింది. గ్రామపంచాయతీలో నిధులు లేక పారిశుద్ధ్యం ఎక్కడికక్కడ పేరుకుపో యాయి ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ప్రజలు జ్వరాల బారిన పడే అవకా శం వుంది. అదే విధంగా జ్వరాలు బారినపడి మరణించిన సందర్భాలు చాలా ఉన్నాయి. కాబట్టి పరిశుద్ధం పట్ల శ్రద్ధ వహించి శానిటైజేషన్ చేయాలి. పంచాయతీ సెక్రటరీ సొంత నిధులు పెట్టి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని పరమేష్ తెలిపారు. అలాగే గ్రామాలలో మెడికల్ క్యాంప్ నిర్వహించాలి పరిస్థితుల్లో అందుకు భిన్నంగా ఉన్నాయి. గవర్నమెంట్ నుండి నిధులు రాకపోవడంతో పంచాయతీ సెక్రటరీలు చాలా వరకు సొంత నిధులతో భరించా రు ఇక మా వల్ల కాదు మేము పెట్టలేమని వారు బహిరంగనే చెప్తున్నారు. అవసరమైతే కలెక్టర్ ఫిర్యాదు చేయండి అని చెప్పడం గమనార్వం ఇకనైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీకి నిధులు విడుదల చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ చెందిన సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర జనరల్ సెక్రటరీ అంగోత్ నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా విద్యార్థి సేన ఇంచార్జ తేజవత్ రమేష్ నాయక్, బానోత్ ప్రతాప్, రాజా పాల్గొన్నారు.



# గోరింట పండింది...

- ఆషాఢంలో గోరింటాకు సంబరాలు
- ఆధ్యాత్మికం, ఆరోగ్యం కలగలిపిన వేడుక



**భద్రాచలం ,జూలై 14,ప్రజాజ్యోతి :** మహిళలకు ఆధ్యాత్మికతతో పాటు ఆనందాన్ని ఇచ్చే మాసం ఆషాఢం,ఆషాడంలో మహిళలు ఒకవైపు బోనాలు, మరోవైపు గోరింటాకు సంబురాలు జరుపుకుంటారు. బోనాల పండుగను రాజధాని నగరంలో ఆషాఢంలో జరుపుకుంటుండగా, పల్లెల్లో శ్రావణ మాసంలో జరుపుకుంటారు. కాగా గోరింటాకు సంబురాలను మాత్రం అన్ని ప్రాంతాల్లోనూ ఆషాఢంలోనే జరుపుకుంటారు.గోరింటాకు అంటే మక్కువ చూపని మహిళలు ఉండరు పెరిగిన ఆధునికతతో కోన్లు అందుబాటులోకి వచ్చినప్పటికీ పల్లెల్లో మహిళలు గోరెంట చెట్టు ఆకు తెచ్చుకుని ముద్దగా నూరి పెట్టుకోవడానికే ఇష్టపడతారు.

### గోరింటాకు సంప్రదాయ పద్ధతిలో నూరి...

వర్షాకాలంలో గ్రామీణ ప్రాంతాల మహిళలు ఎక్కువగా వ్యవసాయ పనులు చేస్తుంటారు.ఎక్కువ సమయం చేతులు, కాళ్లు నీళ్ళు, మట్టిలో పెడుతుంటారు. కాళ్లకు, చేతులకు గోరింటాకు పెట్టుకుంటే చర్మ వ్యాధులు సోకవని, గోళ్లు పుచ్చిపోకుండా ఉంటాయని అంటారు. యువతులు గోరింటాకు పెట్టుకుంటే చెయ్యి మందారంలా ఎర్రగా పండితే మంచి భర్త వస్తాడని, ఆకర్షణగా ఉంటుందని, ఈ నేపథ్యంలోనే వివాహాల సందర్భంగా మెహందీ కార్యక్రమం మొదలైందంటున్నారు. వివాహితలైతే కడుపు పండుతుందని, కాపురం చక్కగా ఉంటుందని పెద్ద వాళ్లు చెబుతుంటారు. ఈ నమ్మకాల మాట ఎలా ఉన్నా గోరింటాకు శుభానికి చిహ్నంగా చెబుతారు. గోరింటాకుతో ఎర్రగా పండిన చేతులను తోటి వారికి చూపుతూ మురిసిపోతుంటారు. ఆషాడంలో పలువురు మహిళలు ఒకచోట చేరి గోరింట చెట్టు నుంచి ఆకు సేక రస్తారు. కొందరు గోరింటాకు మాత్రమే, మరి కొందరు గోరింటాకుతో కొద్దిగా చింతపండు, పెరుగు చేర్చి రోటిలో సంప్రదాయ పద్ధతిలో మెత్తగా నూరుతారు. పాటలు పాడుతూ, ముచ్చట్లు చెప్పుకుంటూ ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుంటారు. ఆషాడంలోనే కాకుండా శుభకార్యాలు, పండుగలు, పెళ్లిళ్ల సందర్భంగా పెట్టుకోవడం అనవాయితీగా వస్తోంది.

### గోరింటాకుతో ప్రయోజనాలు...

చర్మవ్యాధుల నుంచి రక్షిస్తుంది,ఒంట్లో వేడిని తగ్గిస్తుంది,రోగ నిరోధక శక్తిని పెంచుతుంది,గోళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది,గోరింటాకు, చెట్టు వేర్లు, బెరడు, విత్తనాలు,అన్నీ ఔషధ గుణాలు కలిగి ఉంటాయని ఆయు ర్వేద వైద్యులు చెబుతున్నారు.

### గోరింటాకు సౌభాగ్యానికి చిహ్నం :
**ధారావత్ ఆశ ,గృహిణి ,భద్రాచలం**



గోరింటాకు చిహ్నం ఆషాడంలో కొత్త పెళ్లికూతుళ్లు తమ పుట్టింటికి చేరుకుంటారు. వారు తమ చేతులకు గోరింటాకు పెట్టుకుని, ఎర్రగా పండితే మురిసిపోతారు. చేతి గోళ్లకు గోరింటారు పెట్టుకోవడం వల్ల కంటికి ఆకర్షణగా కనిపించడంతో పాటు గోళ్లు పుచ్చిపోకుండా ఉంటాయి. గోరింటాకు శరీర వేడిని చల్లబర్చు తుంది. ప్రతి యేటా ఆషాడంలో కొందరం మహిళం ఒకచోట చేరి గోరిం టాకు సంబురాలు నిర్వహించుకుంటాం.

## రక్తహీనతను నిర్మూలించడమే లక్ష్యం

- పరీక్షల ద్వారా పరిస్థితిని బట్టి వైద్యుని సలహా తీసుకోవాలి.. డా. రాందాస్.. వైద్యాధికారి.. వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
- అనీమియా ముక్తాభారత్ లో భాగంగా మహిళా సమైక్య సభ్యులకు రక్త పరీక్షలు





**అశ్వారావుపేట, జూలై 15, ప్రజాజ్యోతి:** రక్తహీనతను నిర్మూలించడమే లక్ష్యంగా అనీమియా ముక్తాభారత్ అనే కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం ప్రారంభించిందని వినాయకపురం వైద్యాధికారి రాందాస్ అన్నారు. అనీమియా ముక్తాభారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో 70మంది సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు రక్త పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనీమియా ముక్తాభారత్ లక్ష్యం చిన్నారులు గర్భిణీ స్త్రీలు బాలింతలు రక్తహీనతకు గురయ్యే అవకాశం ఉందని వారిలో రక్తహీనతను తగ్గించడమేనన్నారు. శరీరంలో హిమగ్లోబిన్ స్థాయి తగ్గడమే రక్తహీనతని, దీనివలన శరీరానికి తగిన ఆక్సిజన్ సరఫరా జరగకుండా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎమ్ వో మోహన్,ఏఎన్ఎంలు జ్యోతి,అరుణ,సుజాత ,భూలక్ష్మి , ఎమ్ఎల్ హెచ్ పిలు స్రవంతి, ఉష, మాధురి,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిగాచి కార్మికులకు న్యాయం చేయాలి...

- మరణించిన కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి
- క్షతగాత్రులకు 50 లక్షలు ఇవ్వాలి
- సిగాచి పరిశ్రమ దుర్ఘటనపై న్యాయ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలి
- కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా



**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 15, ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలో సిగార్ ఫార్మా పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో మరణించిన కార్మిక కుటుంబాలకు, ఒక్కొక్కరికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, ఈ దుర్ఘటనకు కారణమైన వారిపై కఠినమైన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్మిక సంఘాల జేఏసీ పిలుపులో భాగంగా మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు . సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే సత్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి జీలకర్ర పద్మ , టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ రావు మాట్లాడుతూ సిగార్ ఫార్మా కంపెనీలో జరిగిన అతి పెద్ద ఫైర్ ఆక్సిడెంట్ వల్ల మరణించిన కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని ,కార్మికునికి కార్మిక కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, క్షతగాత్రులకు 50 లక్షలు చెల్లించాలని, గాయపడిన వారికి 15 లక్షల రూపాయలు చెల్లించి పూర్తి వైద్య సదుపాయాలు ఉచితంగా అందించే విధంగా యాజమాన్యం బాధ్యత వహించి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సంబంధిత పరిశ్రమల లో జరుగుతున్న రక్షణ పరికరాల ఏర్పాటులో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తూ ఎప్ప టికప్పుడు పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు ఆ పనిని చేయకుండా యాజమాన్యం చెప్పినట్లు గుడ్డిగా నమ్మడం వల్ల దుర్ఘటనలు చోటు చేసుకుంటున్నాయని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించి కార్మిక వర్గానికి సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు ,సిగార్ ఫార్మా కంపెనీలో దుర్ఘటన జరిగిన సమయంలో వైద్య సదుపాయం కోసం కనీసం అంబులెన్స్లు కూడా అందుబాటులో లేవని, వైద్యానికి సంబంధించినటువంటి రక్షణ చర్యలు తీసుకోలేదన్నారు. ప్రాథమిక విచారణలో బయటపడిన నేటికీ యాజమాన్యం బాధ్యత రాహిత్యంగా వ్యవహరించిందని వారు విమర్శించారు .కార్మిక సంక్షేమ చట్టాలు అమలు చేయకుండా తప్పుడు సర్టిఫికెట్లు ప్రభుత్వానికి సమర్పించి ఈ ఘటన నుండి తప్పుకోవాలనీ చూస్తున్నరన్నారు. ఎటువంటి సంబంధం లేదని ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్న యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. రాష్ట్రంలో వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు వారి సంక్షేమం కోసం చర్యలు తీసుకునే విధంగా తరతమ యాజమాన్యాలు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులను రక్షించే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునారావృతం కాకుండా ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు .బాధ్యత రాహిత్యంగా ఉన్న యజమానులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు . శిగాచి కార్మికులకు అండగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్మికులు మద్దతు తెలపాలని వారికి న్యాయం చేసే విధంగా కృషి చేయాలని, న్యాయం చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని వారు అన్నారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ నాయకులు తులసీరామ్ రామ్ కోటి టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు గౌర్రె మోచుల రమేష్ రాజ్య లక్ష్మి . చుక్కమ్మ. వి వాణి ,టి కృష్ణమూర్తి , నారాయణ రాములు తదితరులు పాల్గొన్నారు



## బీసీల ధర్నాలో పాల్గొన్న మండల నాయకులు



**టేకులపల్లి,జూలై 15,ప్రజాజ్యోతి :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని హైదరాబాదులో నిర్వహించే ధర్నాను మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ సూచనల మేరకు టేకులపల్లి మండల అధ్యక్షులు బొమ్మర్ల వరప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని హైదరాబాద్లోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి, చట్టసభల్లో అమలు చేయాలని పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు టిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఆ మెద రేణుక, ఎట్టి ప్రసాద్, నాన్న బాల బిక్షం, ఆమెడ నాగభూషణం, మురికి నాగేశ్వరరావు, రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళ సంబరాల్లో భాగంగా గ్రామ దీపికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు



**అన్నపురెడ్డిపల్లి, జూలై 15,ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇందిరా మహిళ సంబరాల్లో భాగంగా గ్రామ దీపికలు, డ్వాక్రా సంఘాల మహిళలకు హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారి ప్రియాంక ఆధ్వర్యంలో నిర్వహించగా, ల్యాబ్ సాంకేతిక నిపుణుడు కళ్యాణ్ సుమారు 64 మందికి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ, ''మహిళల్లో రక్తహీనత సమస్య రోజు రోజుకీ పెరుగుతోంది. నెలసరి సమయంలో రక్తనష్టం, గర్భధారణ, పోషకాహార లోపం, దీర్ఘకాలిక వ్యాధులు, సంక్రమణల వల్ల హిమోగ్లోబిన్ స్థాయి తగ్గిపోతుంది. దీన్ని నిర్లక్ష్యం చేస్తే శరీరంలో అలసట, ఊపిరాడకపోవడం, గుండె పనితీరు తగ్గిపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి'' అని చెప్పారు.ఈ సమస్య నివారణకు ఐరన్, బి 12, ఫోలేట్ వంటి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని, అవసరమైన వారు గుండ్రని మాత్రలు లేదా ఇతర వైద్య సలహా తీసుకోవాలని సూచించారు. వైద్యాధికారులు తన్మయి, అభి వృద్ధి ప్రో గ్రాం నిర్వహణ సహాయకురాలు మీరాబి, మహిళా ఆరోగ్య నిపుణు లు ఎస్తేర్ రాణి, జయలక్ష్మి, ల్యాబ్ నిపుణుడు కళ్యాణ్, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## మాతృవియోగ సమయంలో రేగా కాంతారావును పరామర్శించిన లావుడ్యా దంపతులు




**లక్ష్మీదేవిపల్లి, జూలై 15, ప్రజాజ్యోతి:** ఇటీవల మాతృవియోగం చెందిన భద్రాద్రి కోత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావుని పరామర్శించేందుకు, లక్ష్మీదేవిపల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లావుడ్యా పూర్ణ, వారి సతీమణి పార్వతి కలిసి కరకగూడెం వెళ్లారు.ఈ సందర్భంగా రేగా కాంతారావు మాతృమూర్తి శ్రీమతి రేగా లక్ష్మీ నర్సమ్మ కి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.రేగా కుటుంబానికి ప్రజల నుంచి మద్దతు మరియు ప్రేమ ఎల్లప్పుడూ ఉంటుందనీ, బీఆర్ఎస్ కుటుంబం ఈ కష్ట సమయంలో అండగా నిలుస్తుందని లావుడ్యా పూర్ణ తెలిపారు.

# రూ. 20 ప్రీమియంతో 2లక్షల ప్రమాద భీమా



**సుజాతనగర్, జూలై 15, ప్రజాజ్యోతి ;** మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామనికి చెందిన బానోతు జైత్రం, కునుషోత హత్తి రామ్ లు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. వారి నామినీలకు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన (పిఎంజెజెబివై) పధకం క్రింద కేవలం రూ. 20 తో రెండు లక్షల రూపాయల భీమా లభించింది. దీనికి సంభందించిన చెక్కులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్.డి.ఎం రామిరెడ్డి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ పృధ్వీరాజు , అశోక్ చక్రవర్తి ఆ కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా ఎల్. డి. ఎం. మాట్లాడుతూ పిఎంజెజెబివై, పిఎంఎస్బివై పథకాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అద్భుతమైన పథకాలనీ, కేవలం సంవత్సరానికి 436 రూపాయిలతో జీవిత బీమా, 20 రూపాయిలతో ప్రమాద భీమా 2 లక్షల పొందవచ్చని తెలిపారు. అన్ని బ్యాంక్ శాఖలు, పోస్ట్ ఆఫీసుల ద్వారా ఈ పథకం అమలవుతుందని ఆయన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీ లో అవగాహన, ఇన్సూరెన్స్ నమోదు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి ఇన్సూరెన్స్ చేయించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో విడ్స్ స్వచంద సంస్థ సీసీ నాగరాజు, కౌన్సిలర్స్ నవీన్, పవన్ కుమార్, కళ్యాణి, సెర్ఫ్ సిసి శిరీష, బ్యాంక్ మిత్ర చందులాల్, వివో ఏ లీలా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సి. యస్.పి. జిల్లా కోఆర్డినేటర్ కిషోర్, సి. యస్. పి లు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ (కేయిం గో కుర్రు) ను జయప్రదం చేయండి

- దేవరాయి సాయిలు



**ములకలపల్లి, జూలై 16, ప్రజా జ్యోతి:** అగస్టు 3న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ఎరుకల హక్కుల పోరాట సమితి 29 వ ఆవిర్భావ దినోత్సవ సభను జయప్రదం చేయాలని ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయి సాయిలు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆల్ ఇండియా ఎరుకల ఉగ్యోగుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ గరికె శ్రీనివాస్ అధ్యక్షతన ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దేవరాయి సాయిలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆగస్టు 3 కి ఎరుకల హక్కుల సాధన సంఘం ఏర్పడి 29 సంవత్సరాలు పూర్తి అవుతుందని ఈ సందర్భంగా ఆవిర్భావ దినోత్సవం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి వందల సంఖ్యలో ఆదివాసీ ఎరుకలు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఎరుకలు భూమిపై పుట్టిన మొట్టమొదటి ఆదివాసీ వారసులని, భూమిపుత్రులు, స్థానికులు, సకల సంపదల సృష్టి కర్తలు, సకల సంపదలకు వారసులు, కాకతీయ రాజ్య స్థాపనకు నిర్మాతలుగా ఎంతో చరిత్ర కలిగిన ఎరుకలు నేడు చరిత్ర హీణులుగా, బానిసలుగా, జీవత్సవాలుగా బతుకులు గడుపుతున్నారని అన్నారు. హైదరాబాద్ లో జరిగే 29 వ ఆవిర్భావ దినోత్సవ సభకు వందలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోమహిళా సంఘ నాయకులు మంగ, ఆర్ నాగమణి, స్వరూప, యాదగిరి ,నాగేశ్వరరావు, తిరుపతిరావు, నరేష్, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాలు




**ములకలపల్లి, జూలై 15, ప్రజాజ్యోతి:** మండల కేంద్రమైన ములకలపల్లిలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాల మేరకు ఇందిర మహిళా శక్తి సంబరాలను మంగళవారం నిర్వహించారు. ఇటీవల ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు నిధులు కేటాయించిన సందర్భంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించి మహిళలను సన్మానించారు. ములకలపల్లి పంచాయతీ మెయిన్ సెంటర్లో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో మాజీ జడ్పీటీసీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజి, పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్రావు, కారం సుధీర్, పువ్వాల మంగపతి, శెనగపాటి రవి, తిరుపతిరెడ్డిలు పాల్గొని వారికి సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీలు, గ్రామదీపికలు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సన్మానం





**ములకలపల్లి, జూలై 15, ప్రజా జ్యోతి:** మండలం లోని ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ ఏడాది పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బుధవారం పుష్పాల కుటుంభం ఆధ్వర్యంలో నగదు అందించి సన్మానించారు. మండల కేంద్రంలో ని జెడ్పిఎస్ఎస్ పాఠశాల నందు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పాఠశాల పూర్వ విద్యార్థి ప్రస్తుత వైరా ఎస్ ఐ పుష్పాల రామారావు పాల్గోని కి. శే పుష్పాల జగన్నాధం – ఇందిరమ్మ ల జ్ఞాపకార్థము ఈ ఏడాది ఎస్ ఎస్ సి లో మండల టాపర్ గా నిలిచిన పొగళ్ళపల్లి జిల్లాపరిషత్ పాఠశాల విద్యార్థి అన్నపరపు ఉదయ్ గణేష్ కి 6 వేల నగదు, ములకలపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని సున్నం శశికళ కు 5 వేల నగదును ప్రోత్సహకముగా అందజేసి విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తల్లి దండ్రుల జ్ఞాపకార్థం ప్రతి ఏడాది ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించిన వారికి నగదు బహుమతి అందించడం జరుగుతుందని, విద్యార్థులు క్రమశిక్షణ తో విద్యానభ్యశించి ఉన్నత స్థాయి కి చేరుకొని తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమం లో పుష్పాల కుటుంభ సభ్యులు పుష్పాల చందర్ రావు, పుష్పాల సాయి, సందకూరి లక్ష్మి మండల ప్రముఖులు బండి కొమరయ్య, పువ్వాల మంగపతి, శనగపాటి సీతారాములు,పాలకుర్తి రత్నభూషణం, సుమిత్, గుమ్మడి దేవస్వామి, లోకేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత తదితరులు పాల్గొన్నారు.

## అజ్ఞాతం వీడండి..!

- అన్నలు ప్రజా జీవనంలోకి రండి
- మావోయిస్టు ఆత్మపరిరక్షణ కమిటీ పేర వెలసిన పోస్టర్లు



**ములకలపల్లి, జూలై 15, ప్రజాజ్యోతి:** మావోయిస్టు అగ్ర నాయకుల్లారా ఇకనైనా కాలం చెల్లిన మీ సిద్ధాంతాన్ని వీడి కాలానికి అనుగుణంగా మారిన ప్రజల జీవన విధానంలో రండి అంటూ మావోయిస్టు ఆత్మ పరిరక్షణ ప్రజా ఫ్రంట్ పిలుపు అంటూ మండలంలోని చలమన్న నగర్, కుర్రాజుల గుట్ట, అన్నారం, చింతలపాడు, తోగూడెం కొమరం భీమ్ నగర్, గుత్తి కోయ గ్రామాలతోపాటు మండలంలోని పలు గ్రామాలు, బస్టాండ్ లు ప్రజల సంచరించే ప్రదేశాల్లో ఎన్నడూ లేని విధంగా పోస్టర్లు వెలవడంతో మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.